జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :190 పేజీలు 8 వెల : 5 బుధవారం 15 ఏప్రిల్ 2026








## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

**ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర**

**ప్రారంభించిన మంత్రి లోకేశ్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు.



## మహిళాబిల్లు, డి లిమిటేషన్‌పై
# కూటమి నేతల భేటీ

**నేడు చంద్రబాబు నివాసంలో కీలక సమావేశం**

అమరావతి: మహిళాబిల్లు, డి లిమిటేషన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. ఉండవల్లిలోని నివాసంలో ఎన్డీఏ కూటమి పార్టీల అత్యున్నత స్థాయి సమావేశం బుధవారం సాయంత్రం జరగనుంది. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలతో పాటు జాతీయ స్థాయి ప్రాధాన్యం ఉన్న విషయాలపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమిలోని ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం, తదుపరి కార్యాచరణ , రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడనున్నారు. ఈ సమావేశం కేవలం సాధారణ భేటీ మాత్రమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ దిశానిర్దేశం చేసేలా ఉండబోతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో దీనిపై ప్రజల్లోకి వెళ్లాల్సిన విధానంపై నేతలు చర్చించనున్నారు. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం తీసుకోబోయే వినూత్న కార్యక్రమాలపై ఓ స్పష్టమైన రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయనున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంపై నేతలకు దిశానిర్దేశర చేయనున్నారు. ఉండవల్లిలోని నివాసంలో చర్చల అనంతరం, కూటమి అగ్రనేతలు అందరూ కలిసి మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో కూటమి తీసుకున్న కీలక నిర్ణయాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మహిళా రిజర్వేషన్ వంటి చారిత్రాత్మక అంశాలపై చర్చించేందుకు మూడు పార్టీల అగ్రనేతలు ఒకే చోట చేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ మధ్య జరిగే ఈ భేటీ భవిష్యత్తు రాజకీయ వ్యూహాలకు వేదిక కానుంది. రేపు సాయంత్రం జరిగే ఈ ఎన్డీయే భేటీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపై కూటమి ప్రభుత్వం ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకుంటుందోనని ఉత్కంఠగా మారింది.




## సౌరశక్తితో విద్యుత్ ఆదా

ఆదాయం కూడా తెచ్చి పెడుతుంది

స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా
# వైకాపా ఉన్మాదం

గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు

ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు

మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి




## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ
# కాంగ్రెస్




రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం

అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు

విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా

ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు

ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా

రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి




దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు.

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం
# ఘనత కెసిఆర్‌దే

**గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది**

అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్






## రాష్ట్రంలో పెరుగుతున్న
# ఎండల తీవ్రత

**అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు.




## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

**వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు**

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా




కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక

నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

పాట్నా:బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

న్యూఢిల్లీ: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచంలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# సౌరశక్తితో విద్యుత్ ఆదా



అనకాపల్లి: సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారథి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారథి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి..

గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే



హైదరాబాద్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశంలో అతిపెద్ద

## ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



ఖమ్మం:దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....

# ప్రపంచ-శాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మ్యాజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మ్యాజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మ్యాజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మ్యాజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది.

# నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

## స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి

అనకాపల్లి: నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు.

# నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ రూరల్ పోలీసుల సంచలనం...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఒకే రోజు రెండు వేర్వేరు కేసుల్లో ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆస్తి కోసం సొంత అన్ననే కడతేర్చిన తమ్ముడి వ్యవహారం ఒకటైతే... ఎవరికీ అనుమానం రాకుండా పొలంలో గంజాయి సాగు చేసిన ఓ వృద్ధుడి గుట్టు రట్టు చేశారు పోలీసులు....ఆర్.కృష్ణాపురం గ్రామంలో ఉమ్మడి ఆస్తిగా ఉన్న 8 ఎకరాల భూమి పంపకాల విషయంలో అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవ దారుణ హత్యకు దారి తీసింది. ఈ నెల 11వ తేదీ రాత్రి, తమ్ముడు గుర్రం విజయరాజు అలియాస్ నల్లోడు, తన అన్న దేవా భక్తుడి తలపై కర్రతో బలంగా కొట్టాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా దేవా భక్తుడు మృతి చెందాడు.మృతుని భార్య జ్యోతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. పక్కా సమాచారంతో ఈరోజు (ఏప్రిల్ 14) ఉదయం 9:45 గంటలకు చీన-40 నుండి పెద్దకందుకూరు వెళ్లే మార్గంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద... ప్రధాన నిందితుడు గుర్రం విజయరాజును, అతనికి సహకరించిన అతని భార్య గుర్రం సుధారాణిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు...ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లె గ్రామం, తెలుగుపేటకు చెందిన 65 ఏళ్ల కొండబోయిన నరసింహుడు అనే రైతు వ్యవహారం పోలీసులనే విస్మయానికి గురిచేసింది. బ్రహ్మంగారి మఠం వద్ద ఓ సాధువు నుంచి గంజాయి విత్తనాలు తెచ్చిన నరసింహుడు... ఎవరికీ అనుమానం రాకుండా మిట్టపల్లె చెరువు దాటిన తర్వాత ఉన్న తన పొలం గట్టు మీద వాటిని పెంచాడు. వారం క్రితం ఆ మొక్కలను కోసి, ఇంట్లోనే ఆరబెడుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు.?ఈరోజు ఉదయం 10:30 గంటలకు తనిఖీలు చేసిన రూరల్ పోలీసులు నరసింహుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఏకంగా 3 కిలోల 250 గ్రాముల గంజాయిని, 400 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు....

# డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్ ఒ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, దళితులు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని విశ్వసించి, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఎంపికై ఇంటర్వ్యూ లేఖ పొందిన శ్రీ ఈ. లింగన్న ని ఎమ్మెల్యే సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్ మరియు డైరెక్టర్, దళిత నాయకులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ మరియు డైరెక్టర్లు, పి4 మార్గదర్శకులు, బీజేపీ మరియు జనసేన నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ బుట్టా రేణుక కార్యాలయంలోద

# డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి ఘనంగా నిర్వహించారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి: సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం సిద్ధాంతాలకు శాశ్వత ప్రతీకగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్మించిన సామాజిక న్యాయ మహా విగ్రహండా. బి.ఆర్. అంబేద్కర్ మహోన్నత ఆశయాలు -- సామాజిక న్యాయం దిశగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చారిత్రాత్మక అడుగులురాజ్యాంగ నిర్మాత, యుగప్రవర్తకుడు, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక, సామాజిక విప్లవ దీప్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక కార్యాలయంలో అత్యంత ఘనంగా, గౌరవప్రదంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, డా. బి.ఆర్. అంబేద్కర్ గారు కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు; శతాబ్దాలుగా కొనసాగిన అన్యాయం, అసమానత, అంటరానితనం అనే చీకట్లను ఛేదించిన మహామానవుడని కొనియాడారు. సమాజంలో ప్రతి మనిషికి గౌరవం, హక్కులు, సమాన అవకాశాలు లభించాలనే మహోన్నత లక్ష్యంతో ఆయన సాగించిన నిరంతర పోరాటం భారతదేశాన్ని సమానత్వ దిశగా నడిపించిన గొప్ప విప్లవమని వివరించారు.డా. బి.ఆర్. అంబేద్కర్ గారు ప్రతిపాదించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర సిద్ధాంతాలు నేటికీ భారత ప్రజాస్వామ్యానికి జీవాధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచి, ప్రతి పౌరుడికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కల్పించే దివ్య గ్రంథంగా నిలిచిందని గొప్పగా అభివర్ణించారు.డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం త్యాగం, సంకల్పం, పోరాటం, సాధనల సమాహారమని, దళితులు, బీసీలు, మైనారిటీల హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరవలేనిదని నాయకులు భావోద్వేగంతో గుర్తుచేశారు. విద్య ద్వారానే సమాజం మారుతుందని విశ్వసించిన ఆయన, అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ హక్కులు అందించేందుకు జీవితాంతం కృషి చేశారని తెలిపారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను కార్యరూపంలో చూపించేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చారిత్రాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా విజయవాడలో నిర్మించిన డా. బి.ఆర్. అంబేద్కర్ "సామాజిక న్యాయ విగ్రహం" అంబేద్కర్ గారి మహోన్నత ఆలోచనలకు అద్దం పట్టే చారిత్రాత్మక నిర్మాణమని కొనియాడారు.ఈ మహా విగ్రహం మొత్తం 206 అడుగుల ఎత్తుతో (125 అడుగుల బ్రాంజ్ విగ్రహం 81 అడుగుల పీఠం) ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంగా నిలిచింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్ సుమారు ?404 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంది. వందల టన్నుల స్టీల్, బ్రాంజ్ వినియోగంతో నిర్మించిన ఈ మహాశిల్పం భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ప్రతీకగా నిలుస్తోంది.ఈ విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతం 18.81 ఎకరాల్లో విస్తరించిన డా. బి.ఆర్. అంబేద్కర్ స్మృతి వనం గా అభివృద్ధి చేయబడింది. ఇందులో అంబేద్కర్ గారి జీవితాన్ని ప్రతిబింబించే మ్యూజియం, జ్ఞానాన్ని పంచే లైబ్రరీ, 2,000 మంది సామర్థ్యం గల సభామందిరం, మినీ థియేటర్, సంగీత ఫౌంటైన్లు, పిల్లల పార్క్, వాకింగ్ ట్రాక్ వంటి అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇది కేవలం ఒక పర్యాటక స్థలం మాత్రమే కాదు; ఇది ఒక జ్ఞాన క్షేత్రం, చైతన్య కేంద్రం, స్ఫూర్తి నిలయం.ఈ విగ్రహం ఏర్పాటు వెనుక ప్రధాన ఉద్దేశం డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనలను ప్రతి ఇంటికీ చేరవేయడం, సామాజిక న్యాయం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించడం. "ఎవరూ తక్కువ కాదు -- ప్రతి మనిషి సమానమే" అనే అంబేద్కర్ గారి సందేశాన్ని సమాజంలో బలంగా నిలబెట్టడమే ఈ నిర్మాణం యొక్క అసలైన లక్ష్యం అని నాయకులు స్పష్టం చేశారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా "నవరత్నాలు", సమాజంలోని అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, మహిళల సాధికారత, రైతుల సంక్షేమం వంటి రంగాల్లో తీసుకున్న నిర్ణయాలు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలు మా రక్తంలో మిళితమై ఉన్నాయి. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల సంక్షేమం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎప్పటికీ కట్టుబడి ఉంటారు. భవిష్యత్ తరాలకు సమాన హక్కులు కలిగిన సమాజాన్ని అందించడం మా లక్ష్యం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఆర్ రామకోటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్డ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి నజీర్ అహ్మద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు కె రాజశేఖర్, జిల్లా చేనేత అధ్యక్షులు యం. కె శివ ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధుబాబు, ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, నందవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు బాపురం చిన్న రాముడు,31 వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి, ఎమ్మిగనూరు పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు లతా రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు హారే రాము,అల్తాఫ్, పట్టణ కార్యదర్శి గురువ భాష, 29వ వార్డు అధ్యక్షులు నరసింహులు, నాయకులు కనకవీడు శివ, కోటేకల్ పాపన్న, మాచ్ మాన్ దొడ్డి కపటి శ్రీనివాసులు, కపటి తిరుపతయ్య, పోస్ట్ శ్రీనివాసులు, పెద్ద మరివీడు నబి రసూల్, తిమ్మాపురం మల్లీ, జగ్గాపురం రామంజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాణానికి ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. జోగయ్య



ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండలంలోఎమ్మార్వో ఆఫీస్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు కడప జిల్లా ఆర్టిఐ విభాగం కార్యదర్శి జోగయ్య మాట్లాడుతూ చరిత్రకు ఒక అలవాటు ఉంది---గొప్ప వ్యక్తులను సంకుచితమైన చిహ్నాలుగా మార్చివేస్తుంది. బి.ఆర్. అంబేద్కర్ తరచుగా ఒక ప్రాంతీయ నేతగానే పరిమితం చేయబడ్డారు, కానీ వాస్తవానికి ఆయన ఆధునిక భారతదేశ నైతిక మరియు రాజ్యాంగ నిర్మాణానికి ప్రధాన రూపశిల్పి. మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు చేసిన జ్ఞాపకాల ప్రాముఖ్యత, అంబేద్కర్‌ను స్మరించుకోవడం కేవలం ప్రసంగాలకు పరిమితం కాకూడదు. విజయవాడలో 206 అడుగుల 'సామాజిక న్యాయ మహాశిల్పం' (ళ్ఘబవ శీట నాశీఎఖుశ్రీ జీబరఱఎవ) మరియు అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటు చేయడం కేవలం విగ్రహావిష్కరణ కాదు; ఆయన సిద్ధాంతాలను మన రాష్ట్ర సాంస్కృతిక ముఖచిత్రంలో భాగం చేయడం. ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టడంపై కొన్ని వర్గాల నుండి ప్రతిఘటన ఎదురైనప్పటికీ, సామాజిక న్యాయం కేవలం చర్చలోనే కాదు, భౌగోళికంగా కూడా ప్రతిబింబించాలని మేము దృఢంగా నిలబడ్డాము. కనుక ఆయన ఆశయ సాధనాలు సిద్ధాంతాల్లో నడుచుకుంటామని జోగయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూసల భాస్కర్,బాల,దాసరి ఓబులేష్, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు


# రాజ్యాంగ నిర్మాణానికి ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. జోగయ్య

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండలంలోఎమ్మార్వో ఆఫీస్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు కడప జిల్లా ఆర్టిఐ విభాగం కార్యదర్శి జోగయ్య మాట్లాడుతూ చరిత్రకు ఒక అలవాటు ఉంది---గొప్ప వ్యక్తులను సంకుచితమైన చిహ్నాలుగా మార్చివేస్తుంది. బి.ఆర్. అంబేద్కర్ తరచుగా ఒక ప్రాంతీయ నేతగానే పరిమితం చేయబడ్డారు, కానీ వాస్తవానికి ఆయన ఆధునిక భారతదేశ నైతిక మరియు రాజ్యాంగ నిర్మాణానికి ప్రధాన రూపశిల్పి. మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు చేసిన జ్ఞాపకాల ప్రాముఖ్యత,అంబేద్కర్‌ను స్మరించుకోవడం కేవలం ప్రసంగాలకు పరిమితం కాకూడదు. విజయవాడలో 206 అడుగుల 'సామాజిక న్యాయ మహాశిల్పం' (ళ్ఘబవ శీట నాశీఎఖుశ్రీ జీబరఱఎవ) మరియు అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటు చేయడం కేవలం విగ్రహావిష్కరణ కాదు; ఆయన సిద్ధాంతాలను మన రాష్ట్ర సాంస్కృతిక ముఖచిత్రంలో భాగం చేయడం. ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టడంపై కొన్ని వర్గాల నుండి ప్రతిఘటన ఎదురైనప్పటికీ, సామాజిక న్యాయం కేవలం చర్చలోనే కాదు, భౌగోళికంగా కూడా ప్రతిబింబించాలని మేము దృఢంగా నిలబడ్డాము. కనుక ఆయన ఆశయ సాధనాలు సిద్ధాంతాల్లో నడుచుకుంటామని జోగయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూసల భాస్కర్,బాల,దాసరి ఓబులేష్, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు


# నరసరావుపేటలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 14 :**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నరసరావుపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని బాబాసాహెబ్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంతొలుత పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గడియారస్తంభం సెంటర్‌అనంతరం స్థానిక గడియారస్తంభం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సర్వసమానత్వానికి కృషి చేసిన భారతరాజ్యాంగం నిర్మాత, భారతరత్న డా॥ బి.ఆర్.అంబేద్కర్.

**దళిత,బహుజన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్.అంబేద్కర్.**

**135 వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా రెడ్యశీ.**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



సర్వసమానత్వానికి కృషి చేసిన భారతరాజ్యాంగ నిర్మాత,భారత జాతి ముద్దు బిడ్డ,దళిత,బహుజన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ అని సామాజిక న్యాయం,సమానత్వం,విద్యా, అభ్యున్నతి ద్వారా సమాజాన్ని మార్చాలన్న బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను,ఆదర్శాలను మనం పాటించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి,కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి విశదీకరించారు.డా॥బి ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాల మహా సేన,దళిత యునైటెడ్ ఫ్రశీట్ ల ఆద్వర్యంలో కమ్మ నరశింహులు,పేట్లు ఓబులేసు, చాపాడు ఆనంద్, మీసాల బాబు,శీలి చెన్నకేశవ తదితరుల ఆధ్వర్యంలో ఖాజీపేట బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ లో డా॥ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెడ్యశీ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి,ఘన నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెడ్యశీ మాట్లాడుతూ ఇప్పటికీ కొన్ని చోట్ల రెండు గ్లాసుల విధానం,దళితుల దేవాలయాల్లోకి రానీయకుండా అడ్డుకోవడం చూస్తే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? అని భాధకలుగుతోందని ఇది అంబేద్కర్ ఆశయాలకు పూర్తి విరుద్ధమని,ఇలాంటి వారిని సంఘ బహిష్కరణ చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.ఇప్పటికైనా యువత సంఘటితంగా కుల, మతాలకు వ్యతిరేకంగా కలసి మెలసి ఉన్నప్పుడే అంబేద్కర్ కు ఘన నివాళి అన్నారు.దీనికి వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులన్నారు. దీనిని ప్రభుత్వాలు కఠినంగా అమలు పరచాలని అప్పుడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించినట్లేనని దీనిని పాటించాలని రెడ్యశీ విజ్ఞప్తి చేశారు.

# వైకాపా నేతలకు ఆహ్వానం



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

ఈనెల 22 23 తేదీలలో భీమట మండలం కొత్తపల్లి గ్రామ సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆంజనేయస్వామి చతుర్ద వార్షికోత్సవానికి రాూ కాశినాయన మండలం వైఎస్ఆర్సిపి నాయకుడు ప్రభాకర్ రెడ్డి గారిని ఆలయ చైర్మన్ టి చెన్నారెడ్డి గారు ఆహ్వానం పలికారు ఇంకా ఎల్ఐసి నర్సింహారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు కూడా చైర్మన్ గారు ఆహ్వానం పలికారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ రూరల్ సిఐ బి.వి. రమణ గారు రూరల్ ఎస్సై వరప్రసాద్ గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సీఐ బి.వి. రమణ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపారమైన సేవలు అందించారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలే దేశానికి వెలుగు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



రుద్రవరంఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి స్టడీ ఉపాధ్యాయులు ధనశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలు, సమానత్వం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సమానత్వం, న్యాయం, విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మహానుభావులు. వారి ఆశయాలను ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టాలి. విద్య ద్వారానే మన సమాజం అభివృద్ధి చెందుతుందిఅని పేర్కొన్నారు.

# మాచాని సోమప్ప జెడ్‌పీ (బాలికల) హై స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో మాచాని సోమప్ప జెడ్‌పీ గర్ల్స్ హై స్కూల్‌ను ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి , ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు సేవామూర్తి, ఎంజీ చారిటీస్ చైర్మన్ శ్రీ మచాని రామన్న రమేష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మౌలిక వసతుల అభివృద్ధి అవసరాలను వివరించారు. దీనికి స్పందించిన మాచాని రామన్న రమేష్ గారు, పి4 మార్గదర్శకులు కార్యక్రమం కింద తరగతి గదుల నిర్మాణానికి ముందుకు వచ్చి అంగీకరించారు.అలాగే పాఠశాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రత సరిగా లేకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ ఏఈ, ఎంఈఓ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# టిడిపి మండల అధ్యక్షుడు ను ఉత్సవాలకు ఆహ్వానం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



భీమట మండలం కొత్తవల గ్రామ సమీపాన వెలసియున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆంజనేయ స్వామి చతుర్ధ వార్షికోత్స కార్యక్రమానికి భీమట మండలం మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి గారిని ఆలయ చైర్మన్ వారి స్వగృహంలో ఆహ్వానం పలికారు మహోత్సవాలు ఈనెల 22 23 తేదీల్లో జరుగును

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు.

**నంద్యాల .ఏప్రిల్ 14 :-ఉదయం న్యూస్ ప్రతినిధి**



భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారు మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, దేశానికి ఎన్నోసేవలు అందించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించినారు.సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలనకు మరియు మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేసిన మహనీయుడని స్మరించుకోవడం చాలా సంతోషం అని తెలియజేశారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి తో పాటు దేశంలోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నతవర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్. అలాంటి మహనీయుడి జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ప్రపంచ మేధావి, దళిత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని అయితే నేటి పాలకులు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఉల్లంఘిస్తూ... బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని, దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు అని గౌరవ "సుప్రీం కోర్టు" తీర్పు ఇవ్వడం సరికాదని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం దళిత,క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె. వి.పి.యస్) కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,జయంతి ఉత్సవ కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి. పరిగెల భాస్కర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు



డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో జయంతి ఉత్సవ కమిటి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ బేడ, బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు "డాక్టర్ ఎర్రకోట సంకుల మహాలింగప్ప బుడగ జంగం" అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 జయంతోత్సవ సభ వేలాది మందితో ఘనంగా జరిగింది. ఈ సభకు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ సామాజికవేత్త డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు విశిష్ట అతిథిగా హాజరై డిమాండ్ల సాధనకు సంఘీభావం తెలియజేసి ప్రసంగించారు. ఈ సభలో వక్తలు ఆలోచన పూర్వకంగా, ఆవేశ పూర్వకంగా కూడిన ప్రసంగాలతో సభ మారు మోగింది. ముందుగా పట్టణంలోని ఎం.బి.చర్చి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ఎత్తున "నీలి ర్యాలీ" నిర్వహించారు. ఊరేగింపులో వందల సంఖ్యలో డప్పులతో "దరువు" వేయడంతో ఎమ్మిగనూరు పట్టణం డప్పుల మోతలతో దద్దరిల్లిపోయింది. అడుగడుగునా దళిత, గిరిజనులు బాణాసంచా పేలుస్తూ... యువకులు చేసిన కర్ర సాము విన్యాసాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని 9 అడుగుల నిలువెత్తు కాంస్య విగ్రహానికి గజమాలతో ఘన నివాళు లర్పించారు. సభలో ప్రముఖ కళాకారులు వర్కూరు గ్రామానికి చెందిన కత్తి రంగన్న, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనెగండ్ల కరుణాకర్ ల ఆధ్వర్యంలో పాడిన పాటలు సభికులను ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... మేకలుగా ఉన్నంతకాలం నిమ్న జాతులను బలిస్తూనే ఉంటారని హక్కుల సాధన కోసం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణ కోసం దళిత,గిరిజనులు సింహాలై గర్జించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**వనపర్తి ఉదయం న్యూస్ ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విద్యాశాఖ అధికారులు నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ మహానంది ,ప్రతాపరెడ్డి, మండల విద్యాధికారి హనుమంతు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శాంతన్న, వివిధ సంఘాల నాయకులు రామ్మూర్తి, అనిల్ కుమార్ భాస్కర్, నరేందర్ రెడ్డి, వెంకటేష్ గార్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహా గురుకులంలో సమస్యలు ఫుల్ - వసతులు నిల్ :- సిపిఐ సిపిఎం ఎంఆర్పియస్

**విద్యార్థుల నోరు కొడుతున్న ప్రిన్సిపాల్ వార్డన్లను విధుల నుండి తొలగించాలి:- నాయకుల డిమాండ్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మహా గురుకులంలో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని సిపిఐ మండల కార్యదర్శి పెద్దలపల్లె ప్రభాకర్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వరావు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు సగిలి సుభాష్ లు పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తోట్లపల్లి మహా గురుకులంను సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... విద్యా సంవత్సరం ప్రారంభంలో ఎంతో అట్టహాసంగా ప్రారంభం చేసిన మహా గురుకులం విద్యా సంవత్సరం పూర్తవుతున్న కూడా అక్కడ ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి వసతులు కల్పించకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా జిల్లా డిసిఐ మరియు అక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులు సమస్యలను గాలిపదలారని వారు పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కావస్తున్న విద్యార్థుల మౌలిక వసతులైన త్రాగడానికి సరైన నీటి సదుపాయం లేకుండా అదే విధంగా స్నానం చేయడానికి నీరు మరియు మరుగుదొడ్లు అపరిశు భ్రంగా మరుగుదొడ్లల్లోకి నీరు సరఫరా ఆగిపోయిన విద్యార్థుల బాగోగులు చూడాల్సిన ప్రిన్సిపల్ కనీసం విద్యార్థుల మౌలిక వసతులపై చర్యలు తీసుకోకుండా,



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులు వారి సమస్యలు చెప్పడానికి వెళ్తే నన్ను ఇక్కడి నుంచి బదిలీ చేయండి అంటూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడు. విద్యార్థులకు ఇవ్వాల్సిన మెనూలో అవకతవకలు చేస్తూ వార్డన్ మరియు ప్రిన్సిపల్ విద్యార్థుల కడుపు కొడుతున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు వారంలో రెండుసార్లు చికెన్ ఇవ్వాల్సి వస్తే ఒక్కో విద్యార్థికి 360 గ్రాములు వారంలో రెండు సార్లు ఇవ్వాలి కేవలం ఒక విద్యార్థికి 120 గ్రాములు చికెన్ ఇస్తూ మిగిలిన 40 గ్రాములు విద్యార్థుల సొమ్మును అప్పనంగా స్వాహా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు డైనింగ్ హాల్ చుట్టూ అపరిశుభ్రంగా ఉంది. విద్యార్థులు హాస్టల్ నుంచి స్కూలుకు పోయే దారిలో మధ్యలో చెక్ డ్యామ్ వాగు పెద్దగా ఉండడంతో విద్యార్థులు కిందపడి గాయాలపాయలవుతున్న కూడా ప్రిన్సిపాల్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్కడ విద్యార్థుల పరిస్థితిని పట్టించుకునే నాథుడే లేదని వారు ఆరోపించారు. ఉన్నఫలంగా పాత గురుకులంలో ఉన్న విద్యార్థులను మహా గురుకులంలోకి తరలించడంతో సరైన సిబ్బంది, వర్కర్ల కొరతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్న పాత గురుకులాన్ని రాబోయే విద్యా సంవత్సరంలో యధావిధిగా కొనసాగించి మహా గురుకులంకి కొత్త అడ్మిషన్లు చేర్చుకొని స్కూలును అభివృద్ధి చేయాలని వారు పేర్కొన్నారు. పాత గురుకుల పాఠశాల సిబ్బంది క్వార్టర్స్ లో ఉంటూ అక్కడ ఉన్నటువంటి కరెంటు వైర్లు ట్యూబులు ఫ్యాన్లు లాంటివి అమ్ముకోవడం వారి ఇళ్లకు తీసుకువెళ్లడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపైన తక్షణమే డిసిఓ గారు పరిశీలించి ఈ విధంగా పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. తోట్లపల్లి మహా గురుకులంలో నాకు ఇబ్బందిగా ఉంది అన్నటువంటి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి కొత్త ప్రిన్సిపల్ ను ఇక్కడ కేటాయించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీలుగా ఉద్యమాలకు శ్రీకారం చెబుతామని వారు హెచ్చరించారు.

## ప్రతి భారతీయునికి సమాన హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దే

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ప్రపంచ దేశాలతో కీర్తించబడిన అత్యంత ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయునికి సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. గంగన్న, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ అన్నమ్మ, దళిత సంఘాల నాయకులు దశమి ప్రసాద్, కేపీ ఓబులేసు, జె ఎ సి కన్వీనర్ బీరువాల భాష తెలిపారు. మంగళవారం బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం ఆవరణంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ కిషోర్, పట్టణ ఎస్ ఐ చిన్నపిరయ్య పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం అక్కడి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బారిర్యాలీ నిర్వహించి, ఆయనకు ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పలు దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి భారతీయుడి ఆత్మీయుడు అంటూ కొనియాడారు. అలాగే ఇప్పుడు దేశలో మతం, కులం పేరుతో జరుగుతున్న అరాచకాల పైన అందరం కలిసి పోరాడాలన్నారు. దేశ సంపద కొంత మంది చేతుల్లోనే ఉందనీ, ఇలాంటి దశలో వున్న మనం భారత రాజ్యాంగాన్నికాపాడుకోవడానికి అందరు కలిసి కట్టుగా మహోత్తర పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చింతల ఓబులమ్మ, పంబ సునీల్ కుమార్ , గుర్రం రాజేష్ , గౌస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు నేరేళ్ల కల్యాణ్, నెగల జాన్ , కుంధవరం మునయ్య, చంద్రశేఖర్,ఎద్దుల సుదీర్ పాల్, డాక్టర్ వెస్లీ, మరియదాసు, ముక్తార్ బాషా , లక్ష్మీపతి, డాలు రత్నమయ్య, రాజారావు, పెన్నాము సుధాకర్,నెగల యేసు, పక్రుద్దిన్, మన్యం ప్రసాద్, ఫోటో శేఖర్ శాస్త్రి,రాజు మాజీ సర్పంచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పజెప్పిన ప్రొద్దుటూరు పోలీసులు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



ప్రొద్దుటూరులో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. తండ్రి మందలించాడనే కోపంతో ఓ బాలుడు ఏకంగా 100 కిలోమీటర్ల దూరం సైకిల్‌పై వెళ్లి, అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రానికి రైలులో చేరుకున్నాడు.వివరాల్లోకి వెళ్తే ఇంట్లో జరిగిన చిన్న గొడవపై తండ్రి మందలించడంతో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలుడు నంద్యాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ప్రొద్దుటూరు నుండి సైకిల్ పై రాజుపాళెం, చాగలమర్రి మార్గంలో రాత్రంతా ఆగకుండా సైకిల్ తొక్కుతూ తెల్లవారుజామున నంద్యాలకు చేరుకున్నాడు. అక్కడ సైకిల్ అమ్మే ప్రయత్నం విఫలమవడంతో... దానిని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి రాయచూరుకు రైలులో వెళ్లాడు. కుమారుడు కనిపించకపోవడంతో తండ్రి ఫిర్యాదు చేయగా... పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. చివరికి రాయచూరులో బాలుడిని గుర్తించిన పోలీసులు... అతడిని సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనలో పోలీసుల అప్రమత్తత ప్రశంసనీయంగా నిలిచింది.

## అణచివేతపై అక్షర విప్లవం సృష్టించిన మహానేత అంబేద్కర్



కురిచేడు:-అణచివేతపై అక్షర విప్లవం సృష్టించిన మహాశక్తి, భారత రాజ్యాంగ నిర్మాత, మన ఆత్మగౌరవ ప్రదాత బోధిసత్వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కురిచేడులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్సీ,యస్టీ, బీసీ,మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగానిర్వహించారు.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసంధర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ నాగిరెడ్డి మాట్లాడుతూ తరతరాల బానిసత్వాన్ని తన జ్ఞానంతో బద్దలు కొట్టిన ఆ యుగ పురుషుడిని స్మరించుకోవడం మన అదృష్టం అని తెలిపారు.మండల యస్ సి సెల్ ఉపాధ్యక్షుడు కంభంపాటి వెంకట రమణయ్య మాట్లాడుతూ జ్ఞానం, సమానత్వం మరియు సామాజిక న్యాయమే లక్ష్యంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం మనందరికీ రక్షణ కవచం అన్నారు.ఆయన ఆశయ సాధనలో
భాగస్వాములవుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా ఎదిగే సమసమాజాన్ని నిర్మిద్దామని,
చదవండి, సమీకరించండి, పోరాడండి" అన్న అంబేద్కర్ పిలుపుతో ముందడుగు వేసి.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని కోరారు
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు మేరువ సుబ్బారెడ్డి, జిల్లా ఆర్టీఐ కార్యదర్శి కంభంపాటి జోసెఫ్, జిల్లా మైనార్టీ సెల్ కార్యవర్గ సభ్యులు షేక్ మౌలాలి, యంపిటీసీ బుల్లం వెంకటనర్సయ్య,మాజీ ఏయంసి వైస్ చైర్మన్ కందె గంగయ్య,మండల జీసీ సెల్ అధ్యక్షులు అంకె వెంకటేశ్వర్లు,మండల యస్టీ సెల్ అధ్యక్షులు మేంద్రాగుత్రి నాగాంజనేయులు,మండల రైతు విభాగం అధ్యక్షులు ముసిరిక యోగిరెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు మూలే నాగమణి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముహమ్మద్ జానీ,మండల సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్
కుమార్, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకె గోపాలకృష్ణ,కార్యవర్గ సభ్యులు గండి గంగయ్య, మండల దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి కంభంపాటీ అనిల్,మండల పంచాయతీ రాజ్ వింగ్ ఉపాధ్యక్షులు అనుగొండ వెంకట నారాయణ,పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కంభంపాటి నాగరాజు,పట్టణ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఖాసిం,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కౌలూరి ఏడుకొండలు,పట్టణ యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కంభంపాటీ సాల్మన్,పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి బోగ్యం సుబ్బారావు, గంగదొనకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆసుపల్లి చెన్నారెడ్డి, నాయకులు అడ్డగబొట్టు కుమార్, శ్రీరాం రత్తయ్య, బూత్ కన్వీనర్ నుసుం చిన్న వెంకటరెడ్డి (బుజ్జి),కోట ఏలియ్య, కంభంపాటి పెద్ద సాయన్న,మోటాటి పుల్లారెడ్డి,గుంటక నాసర్ రెడ్డి,

## అంబేద్కర్‌కు నివాళులు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



"భారత రాజ్యాంగ పితామహుడి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సంధర్భంగా రేకల కుంట పంచాయతీ లో నిర్వహించిన గ్రామ సభలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి, బి మఠం మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు రేకలకుంట పంచాయతీ డెవలప్మెంట్ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రామచంద్రారెడ్డి, ఉపాధి హామీ ఏపీవో హరికృష్ణ, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి, ఇంజనీరింగ్ కన్సుల్టెంట్ జగన్, అసిస్టెంట్ ఇంజనీర్ నాగార్జున, సచివాలయ సిబ్బంది మరియు టిడిపి కార్యకర్తలు భుతప్పనాయుడు, గుజ్జు రామాంజనేయులు, పెరుగు నాగేంద్ర, శివాయాదవ్, ఓబయ్య, దాసు, రాజారత్నం తధితరులు పాల్గొనడం జరిగింది.

## పల్నాడులో జోరు తగ్గని గుట్కా వ్యాపారం

**పల్నాడు ప్రతినిధి, ఉదయం న్యూస్, ఏప్రిల్ 14 :**



పల్నాడు జిల్లాలో గురజాల, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో మంచినీరు దొరకని షాపులు ఉన్నాయేమో గానీ గుట్కా, ఖైనీ ప్యాకెట్లు లేని షాపులు లేవంటే అతిశయోక్తి కాదు. ప్రజల ఆరోగ్యభద్రత రీత్యా ప్రభుత్వం గుట్కా, ఖైనీ ప్యాకెట్లను నిషేధిస్తే గుట్కా అక్రమ విక్రయదారులకు ఇదొక వరంగా మారింది. వీటిని యదేచ్చగా, గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు కొనసాగిస్తూ ఒక్కొక్క ప్యాకెట్ ధరను పది రెట్లు పెంచి జేబులో సొమ్ములు నింపుకుంటున్నారు. కొంతమంది ఇదే అదనుగా నకిలీ గుట్కా ప్యాకెట్లను సైతం విక్రయించడం కలవరపరిచే విషయం, పోలీసులు అడపాదడపా కేసులు నమోదు చేస్తున్నా వాటి ప్రభావం గుట్కా విక్రయదారులపై ఎంతమాత్రం లేదు. గతంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి గుట్కా విక్రయదారులను పట్టుకుని, ఈసారి విక్రయించినట్లు తెలిస్తే మీ ఆస్తులు జప్తుచేస్తామని హెచ్చరించి అప్పట్లో కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత ఎక్కువగా వారిపై దృష్టి పెట్టకపోవడతో గుట్కా రాయుళ్లు భయపడక పట్టణంలో యధేచ్చగా తమ పని చేసుకుపోతున్నారు. పోలీసుల దాడుల తర్వాత వ్యాపారులందరూ ఒక సిండికేట్ గా మారి రెండు నియోజకవర్గాలలోని చుట్టుపక్కల మండలాల్లో యథేచ్ఛగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఈ గుట్కా విక్ర యానికి ప్రధాన రవాణగా షాప్ లకు సిగరెట్ ప్యాకెట్ లు , కుర్కురే చిప్స్ ప్యాకెట్ లు వేసే కొంతమందిని ఎంచుకుని, అనుమానం రాకుండా తరలిస్తున్నారు.

## ఘనంగా దివంగత మఠాధిపతుల 5వ ఆరాధన మహోత్సవాలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



జగద్గురు శ్రీ శ్రీ శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు పూర్వపు మఠాధిపతులు ఏడవ తరం 11వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి 5 వ ఆరాధన గురుపూజ మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం మఠాధిపతులు 8వ తరం 12వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాముల వారు వారి ధర్మపత్ని శ్రీమతి ఉమాదేవి అమ్మ గారు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం పూర్వపు మఠాధిపతుల సమాధి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, ద్వార పూజ కార్యక్రమాలు మఠం ఆస్థాన సిద్ధాంతిలు బ్రహ్మశ్రీ ఇడమకంటి జనార్ధన శివాచార్య ,మఠం అర్చక పురోహితులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వీరం బొట్లయ్య స్వాములవారు మరియు శ్రీ దత్తాత్రేయ స్వాముల వారు మరియు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారిగారు మరియుపూర్వపు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి భక్తులు మరియు శిష్యులు ఈ ఆరాధన గురుపూజ మహోత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ఆర్థిక సహకారంతో నిరుపేద కుటుంబాలకు స్టీల్ పాత్రలు పంపిణీ.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



నంద్యాలలోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆర్థిక సహకారంతో నిరుపేద కుటుంబాలకు స్టీలు పాత్రలు పంపిణీ చేసినట్లు ఆర్ నాగులవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ తెలిపారు. మంగళవారం రుద్రవరంలోని ఆయన నివాసంలోనంద్యాలలోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ జెస్సీ పాల్ మరియు ఉపాధ్యాయ బృందం సహకారంతో రుద్రవరం లోని దాదాపు 300 పేద మహిళల కుటుంబాలకు నిత్యావసర స్టీలువస్తువుల పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నంద్యాల గుడ్ షెపర్డ్ పాఠశాల కో-ఆర్డినేటర్లు నళిని, ప్రియాంక, ప్రసన్న మరియు వారి ఉపాధ్యాయ బృందం హాజరై పేద మహిళలకు స్టీల్ పాత్రలు, ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు తమ వంతు సాయం అందించిన పాఠశాల యాజమాన్యానికి రుద్రవరం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పశువైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోరంజన్ ప్రతాప్ మహిళా చైతన్యం గురించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 కుటుంబాల నిరుపేదలు పాల్గొన్నారు.

# దేశానికి డా.బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి : జిల్లా ఎస్పీ

**ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**డా.బిఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల సందర్భంగా ఆరైవ్ - అలైవ్ లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిది ఉదయం న్యూస్ :**



ఏప్రిల్ 14 : దేశానికి డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే . కొనియాడారు భారతరత్న డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డా.బి ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది,మానవతావాది అని,లండన్ లో ప్రముఖ విశ్వ విద్యాలయం డా.బి ఆర్ అంబేద్కర్ కు మాస్టర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ ప్రధానం చేసిందన్నారు అన్ని అంశాల్లో పట్టున్న గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని అన్నారు.దేశానికి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమును రాసి భవిష్యత్తులో దేశం ఎదుర్కొనే అనేక సవాళ్లకు పరిష్కార మార్గాలు చూపారని కొనియాడారు.డా.బిఆర్ అంబేద్కర్ కలలుగన్నా దేశంగా, సూపర్ పవర్ గా భారత్ ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలని చదువు వైపు ప్రోత్సాహించాలని , నేటి యువత అంబేద్కర్ ఆశయాల తో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు....జిల్లా వ్యాప్తంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల సందర్భంగా 'ఆతీతీఅజవ 'ఆశ్రీఅజవ' కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులు, ప్రజలతో కలిసి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్,రమేష్, ఎస్.ఐ కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి వీడ్కోలు సమావేశములో పాల్గొన్న మద్దిరాల.

**ఉదయం న్యూస్ వనపర్తి.**




13.04.2026. సాయంత్రం జరిగిన జిల్లా జడ్జి సునీత వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది, న్యాయవాదులు మరియు కోర్టు స్టాఫ్ పెద్దయెత్తున పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లా కోర్టు ను సమర్థవంతంగా అందరినీ కలుపుకొని పోయి, నిర్వహించడం గొప్ప విషయం, యిట్టి కార్యక్రమం లో న్యాయవాది మద్ది రాల విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర న్యాయవాదులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దిరాల మాట్లాడుతూ, జ్యుడీషియల్ కు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె జ్ఞాపకాలు వనపర్తి జిల్లా గుర్తుంచుకొంటుందని , మరియు కేసుల పరిష్కారం లో ఆమె సమర్థత ను గుర్తు చేశారు. ఇక్కడి నుండి హనుమ కొండ కు బదిలీ పై ఆ వెళ్ళడం బాధాకరమైన , ఉద్యోగ బదిలీ తప్పదు, ఆమె ముందు ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నాము, యిట్టి కార్యక్రమం లో న్యాయవాదు లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పిస్తున్న.ప్రజా పాలన ప్రభుత్వం లో విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాంగతంలో అభివృద్ధి కోసం భూములు,నిధులు కేటాయించింది ఇప్పుడు విద్యా ఒక్కటే మార్గం అని ప్రతి ఒక్కరికి విద్యా అందాలనేది ముఖ్యమంత్రి ఆలోచన.

ఇటీవల జరిపిన కుల సర్వే లో ఉన్నత స్థానాల్లో ఉన్న కుటుంబాలు పరిశీలిస్తే ఏ ఇంట్లో అయితే ఉన్నత చదువులు చదివారో ఆ కుటుంబాలు అభివృద్ధి చెందాయని తేలింది.

అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యంగా ఉంటే ఆ రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతుంది అందుకే రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు.

అంబేద్కర్, పూలే ఆలోచన విధానాలకు నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆలోచనలకు తెలంగాణ లో రేవంత్ రెడ్డి ముందుకు తీసుకుపోతున్నారు.

అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా పిల్లలను ఉన్నత చదివించడమే వారికి నిజమైన నివాళి.

## దళిత బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ , అంబేద్కర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్ :**



ఏప్రిల్ 14 : సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పొత్తూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముస్కాన్ పేట శివారులో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణం లో అంబేద్కర్ చిత్రపటానికి క్రీడాకారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ

"బోధించు – సమీకరించు – పోరాడు" అన్న ఆయన పిలుపు మనందరికీ మార్గదర్శకమని, అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించుకుందామన్నారు . ఈ కార్యక్రమంలో కేవీఎన్ రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, మరిజె మోహన్ రావు, పట్నం శ్రీనివాస్, సావనపెల్లి అనీల్, ఎండి.సాదుల్, వంశీ, అవారు బాబు, ర్యాగటి రమేష్ , సాయిప్రసాద్ పట్నం మహేందర్, కొమ్ము కనుకయ్య, కూనబోయిన రఘు,నందు, సత్యం, స్వామిచరణ్, రాచకొండ అనీల్, దాసు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఖాజీ మత

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నేడు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పి చింతకుంట గ్రామంలో ఊరు వెలపల ఉన్న ఈద్గాలో ఆళ్లగడ్డ మండలం దీని ఇస్తమా ధార్మిక సభ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు 400 మంది ముస్లిం సోదరులతో కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ మత పెద్ద పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ గారు, దీని ఇస్తామా కమిటీ పెద్దలు పి చింతకుంట గ్రామం యు అలీ అక్బర్ గారు, నంద్యాల మత పెద్ద రఫీ మౌలానా గారు, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ బాషా మరియు ముస్లిం పెద్దలందరూ పాల్గొన్నారు ధార్మిక సభలో మత పెద్దల సందేశం నంద్యాల మత పెద్ద మౌలానా రఫీ దువాతో సమావేశం ముగిసింది ఈ సందర్భంగా ధార్మిక సభను ఉద్దేశించి ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ మతపెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్ గారు సందేశానిస్తూ ప్రతి వ్యక్తి యందు పురుషుడు గాని స్త్రీ గాని పిల్లలు గాని ప్రతి వ్యక్తి ప్రతి ఇంట ప్రవక్త మహమ్మద్ వారు తీసుకువచ్చిన పవిత్ర విధానాల విలువలను తెలియజేయడం మరియు ఆచరించు మార్గము చూపటం దైవానికి విధేయులై పాపములకు దూరముగా జీవించడం ప్రతిరోజు ఐదు పుట్ల నమాజు చేయడం మూఢనమ్మకాలను వదిలి సన్మార్గమును అనుసరించడం ఒక మంచి పౌరుడిగా బ్రతుకుట ఇతరులకు సహాయం చేయుట ఇతర సుఖదుఃఖాలలో పాల్గొనడం ఇతరులతో ఏం ఆశించకుండా స్వార్థాన్ని వదిలి దైవ సన్నిధి కొరికే కార్యముల యందు పాల్గొనాలి అల్లా ఇచ్చిన ధనము, అల్లా ఇచ్చిన సమయము లోక కళ్యాణం కొరకు వినియోగించుట ముఖ్య ఉద్దేశం అని తెలిపారు

## ఓటమి కాదు..మరో అవకాశం విద్యార్థుల ప్రాణాలు మార్కులకంటే విలువైనవి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇంటర్ పరీక్షల ఫలితాల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న విద్యార్థుల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒక్క ఫలితం జీవితాన్ని నిర్ణయించదు అన్న నిజాన్ని మర్చిపోవడం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం–బాధాకరం..అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పరీక్షలో విఫలం కావడం అనేది అంతిమం కాదు అది కేవలం మరో అవకాశానికి దారితీసే మెట్టు మాత్రమే..

ప్రస్తుత కాలంలో విద్యా వ్యవస్థ మార్కులు, ర్యాంకుల చుట్టూ తిరుగుతూ ఉండడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక ఒత్తిడి పెరుగుతోంది. ఈ ఒత్తిడి కొన్నిసార్లు పిల్లలను తీవ్ర నిర్ణయాలకు దారితీస్తోంది. కానీ వాస్తవం ఏమిటంటే పరీక్షలు జీవితం కాదు, అవి జీవిత ప్రయాణంలో ఒక చిన్న భాగం మాత్రమే.

ఒకసారి విఫలమైనా, సప్లిమెంటరీ పరీక్షలు రాసి మళ్లీ విజయాన్ని సాధించవచ్చు. అంతేకాకుండా, విద్యారంగం కాకుండా ఇతర అనేక రంగాల్లో కూడా ప్రతిభను నిరూపించుకునే అవకాశాలు ఉన్నాయి. కేవలం మార్కుల ఆధారంగా ఒక విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేయడం సమాజం మానుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ సందర్భంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. ఫలితాల కంటే ముందే పిల్లలకు మానసిక ధైర్యం ఇచ్చి, "ఫలితం ఎలా ఉన్నా మేము నీతోనే ఉంటాం" అనే నమ్మకాన్ని కలిగించాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, వారి భావాలను అర్థం చేసుకోవడం ద్వారా వారు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించవచ్చు..

ప్రభుత్వం కూడా విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి. హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సేవలు, పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు అవసరమైన మద్దతు అందించాలి.

ప్రాణం కంటే పరీక్ష గొప్పది కాదు..

ప్రతి విద్యార్థి జీవితం విలువైనది. ఓటమి వచ్చినా అది తాత్కాలికమే కాని జీవితం శాశ్వతం. ఈ నిజాన్ని గుర్తించి, ప్రతి ఒక్కరూ విద్యార్థులకు అండగా నిలబడితేనే ఇలాంటి విషాద ఘటనలను అరికట్టవచ్చు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్ వద్దేపల్లి హనుమంతు విజ్ఞప్తి చేశారు.

## మార్మోగిన పోలకల్... అంబేద్కర్ ఆశయాలకు యువత అంకితం!"



**ఉదయం ప్రతినిధి సి.బెలగల్ ఏప్రిల్**

పోలకల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దన్న (సురేష్) అధ్యక్షతన మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది.రాజశేఖర్ అంగడి నుంచి స్థానిక బస్టాండ్ వరకు యువత, గ్రామ ప్రజలు భారీ ర్యాలీగా పాల్గొని "జై భీమ్" నినాదాలతో ఊరంతా మార్మోగించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికిభారీ గజామల వేసి నివాళులు అర్పించారు.భారీ గజామాలలతో విగ్రహాన్ని అలంకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలకు ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ఎంపీపీ, మొయిన్స్ స్కూల్ హెచ్ఎం మునిస్వామి, టీడీపీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్, ఎంఆర్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, రాజశేఖర్, రాజు కుమార్, మహేష్ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కేక్ కటింగ్ చేసిన అతిధులు

ఈ సందర్భంగా ఎస్ఐ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే ప్రజలకు అనేక హక్కులు లభిస్తున్నాయని అన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

మునిస్వామి మాట్లాడుతూ "రాజ్యాంగాన్ని కాపాడుకుందాం -- మతసామరస్యాన్ని రక్షించుకుందాం -- డ్రగ్స్ వద్దు, అంబేద్కర్ ముద్దు" అంటూ చైతన్య నినాదాలు ఇచ్చారు.

మహేష్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్ గారి మేధస్సు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు.

రాజేష్ మాట్లాడుతూ రాజ్యాంగం వల్లనే అణగారిన వర్గాలకు సమాన హక్కులు లభించాయని, దేశ అభివృద్ధికి అది ప్రధాన కారణమని అన్నారు.

ఈ కార్యక్రమంలో యువరాజు, దేవరాజు, సురేష్ రాజు, వినయ్ కుమార్, సురేష్ రాముడు, అజిత్ కుమార్, హనుమతు ప్రభాకర్, బుజ్జి, గిడన్న, జిన్ను, దుబ్బన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన బద్వేలు ఎక్సైజ్ శాఖ సీఐ సీతారామిరెడ్డి

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అగ్నిమాపక ఆఫీసర్, సిఐ సీతారామిరెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక ఇంచార్జ్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి చేతులమీదుగా కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు,ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ శాఖ సిఐ సీతారామరెడ్డి కి పలువురు అగ్నిమాపక సిబ్బంది గౌరవ వందనంతో ఆహ్వానించారు, అనంతరం సీఐ సీతారామిరెడ్డి, హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించి అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అగ్ని ప్రమాదాల నివారణకు ఎంతగానో కృషి చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు, ప్రజలందరూ కూడా అగ్ని ప్రమాదాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఏదైనా అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మనోధర్యంగా ఎదుర్కొంటూ అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు, ఇటీవల బద్వేల్ ప్రాంతంలో జరిగిన అనేక ప్రమాదాలలో అగ్నిమాపక సిబ్బంది నిరంతరాయంగా శ్రమించి ప్రజలకు రక్షణగా నిలబడ్డారన్నారు, ప్రజలందరికీ అగ్ని ప్రమాదాల పట్ల అనేకచోట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలను వారు కొనియాడారు, అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఆపదలో ఉన్నవారిని కాపాడటమే లక్ష్యంగా అగ్నిమాపక సిబ్బంది చేసే సాహసాలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వారు కొనియాడారు."

"వేసవి కాలం దృష్ట్యా మంటలు త్వరగా వ్యాపించే అవకాశం ఉన్నందున, గృహాల్లోనూ మరియు వ్యాపార సముదాయాల్లోనూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు."

"కేవలం వారోత్సవాల సమయంలోనే కాకుండా, ప్రతి రోజూ అగ్నిమాపక నిబంధనలను పాటించడం ద్వారా భారీ ఆస్తి మరియు ప్రాణ నష్టాలను నివారించవచ్చని స్పష్టం చేశారు."


## కొలిమిగుండ్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు...

**కొలిమిగుండ్ల ఏప్రిల్ 14 ఉదయం న్యూస్**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల తెలుగుదేశం పార్టీ కమిటీ సూచన మేరకు పార్టీ కార్యాలయం, మరియు లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను టిడిపి నాయకులు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందా విజయ్ కుమార్, గోపాల్ గారి దస్తగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ, తోళ్ల నాగాంజనేయ, కొండ రామచంద్రుడు, నారాయణ, మందా వెంకటేష్, ఆఫీస్ గోపాల్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది , ఉదయం న్యూస్ :**

ఏప్రిల్ 14 : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్థానిక వాణినికేతన్ హైస్కూల్లో ఆవరణలో ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు తూముకుంట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక , కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తూముకుంట మోహన్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 21 తేదీ న మంగళ వారం రోజున సాయంత్రం 5 గంటలకు గంగాధర క్షేత్రం ప్రక్కన ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు.ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్, ఎగుర్ల శ్రీనివాస్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి ఈదుల రవీందర్ రెడ్డి, కోశాధికారి నార్ల రామ్ కిషన్, అనంతారం గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం,హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు , వీరారెడ్డి , బొల్లం ధనుంజయ్ , మాజీ సర్పంచ్ కునబోయిన బాలరాజు, పర్స అయిలయ్య, అక్కెం నాగరాజు,బత్తిని స్వామి,పండుగ వెంకటి,అన్నాడి నవీన్ రెడ్డి,సార శశికాంత్,సింగరి శ్రీనివాస్,నారెడ్డి కిషోర్,నార్ల దినేష్,మొగిల్లా బాబు,కుమ్మరివేణి సత్యనారాయణ, సింగరి, శ్రీనివాస్, తిప్పారపు రామకృష్ణ, శిరవేణి అంజి, సార రాజు, కోమిటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సార శంకర్, సిరవేణి నర్సయ్య, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి . తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి.

**నంద్యాలలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**

**సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ మార్గమే ఆదర్శం**

**అంబేద్కర్ జయంతిని ఐక్యంగా జరుపుకోవాలి**

**నంద్యాల, ఏప్రిల్ 14:- ఉదయం న్యూస్ ప్రతినిధి.**



భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తదితరులు ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతోత్సవ కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి.ఎం.జావళి ఆల్ఫోన్స్, అన్ని సంఘాల నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగుస్వామి, దండు వీరయ్య, డివియంసి సభ్యులు నాగభూషణం, డా. బాలస్వామి, కె. చిన్న వెంకటస్వామి, బాలునాయక్, వెంకటసుబ్బయ్య, త్యాగరాజన్, చెన్నమ్మ, లక్ష్మీ, శ్రీనివాసులు, రామచంద్రుడు, సుధాకర్, బాబురావు,శ్రీరాములు తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం గౌరవకరమని తెలిపారు. అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా వ్యాప్తి చేయడానికి నంద్యాలలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ భవనం ద్వారా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సందేశం విస్తృతంగా వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఆయన ఆశయాలను గౌరవించాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# వై.ఎస్.ఆర్ కడప జిల్లా....

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడిన నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించిన కడప జిల్లా పి ఓ సి ఎస్ ఓ కోర్ట్..కమలాపురంలో మీడియా సమావేశంలో వివరాలు జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారు వెల్లడించారు.కమలాపురం మండల పరిధిలోని ఒక గ్రామం లో 02.07.2021 వ తేది మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు అయిన పల్లా వెంకట విద్యా కిరణ్ ఏ పి. కిరణ్ కుమార్, వయస్సు: 35 సం., తండ్రి: కొండయ్య, తీ/శీ ఐ. చీశీ. 5/10, మీరాపురం గ్రామం, కమలాపురం మండలం కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధిస్తూ కడప జిల్లా పి ఓ సి ఎస్ ఓ కోర్ట్ జడ్జి శ్రీ టి. కేశవ గారు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారు తెలిపారు. కమలాపురం పోలీస్ స్టేషన్ లో సోమవారం సాయంత్రం మీడియాకు జిల్లా ఎస్.పీ గారు వివరాలు వెల్లడించారు. మహిళలపై జరిగే నేరాలపై జిల్లా పోలీస్ శాఖ కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటుందని ఎస్.పీ తెలిపారు. శక్తి టీములు, స్కూళ్ళు, కాలేజీలవద్ద డ్రోన్ల తో నిఘా ఉంచడం జరుగుతోందన్నారు. క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో ముద్దాయికి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి డి.ఎస్.పీ సునీల్, కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది, సి.ఐ మోహన్ సిబ్బందిని జిల్లా ఎస్.పీ గారు అభినందించారు.

## అంబేద్కర్ నివాళులర్పించిన టిడిపి నేతలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మండల సీనియర్ తెదేపా నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మరియు జనసేన మండల కన్వీనర్ కేశాలు గారి సురేష్

## అంబేద్కర్ ఒక అరుదైన మాణిక్యం : టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రివర్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తి చైతన్యం క్రమశిక్షణ యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి నేతలు అంబేద్కర్ కు నివాళులు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మల్లెపల్లె సచివాలయం ప్రాంగణం లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మండల సీనియర్ తెదేపా నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, నారాయణ యాదవ్, మేకల సుధాకర్ యాదవ్, చిలమల నాగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన టిడిపి నేతలు, ఎంపీడీవో

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



రేకలకుంట పంచాయతీ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లి కార్జున రెడ్డి, ఎంపీడీవో రామ చంద్రారెడ్డి, ఉపాధిహామీ ఏపీవో హరికృష్ణ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జగన్, ఈ కార్య క్రమంలో టీడీపీ కార్యకర్తలు పెరుగు నాగేంద్ర, శివాయాదవ్ పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ కడప జిల్లా...

**కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి**




ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పీ శ్రీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణ లో మైదుకూరు అర్బన్ పరిధిలోని లాడ్జీలు మరియు డార్మిటరీలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను మైదుకూరు అర్బన్ సి.ఐ రమణారెడ్డి తో పాటు , సిబ్బంది పరిశీలించారు..లాడ్జీల్లోని కార్యకలాపాలపై నిఘా ఇన్నామన్నారు.బిఅసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరా/ వినియోగం అరికట్టుట పై హెచ్చరికలు జారీ చేశారు. బిరికార్డులు నిర్వహణ మరియు సీసీటీవీ కెమెరాలు పనితీరు పరిశీలన చేశారు. గెస్టుల వివరాలు మరియు వారు లాడ్జిలో బసచేయుటకు గల కారణాలపై ఆరా తీశారు లాడ్జీల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో, డార్మిటరీ లలో బస చేసిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులు మరియు అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా పరిశీలిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు.లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహిస్తున్నారా...?, సీసీటీవీ కెమెరాల నిర్వహణ సరిగా ఉన్నదా...? అని ఆరా తీసి,సరైన గుర్తింపు కార్డులు/ఆధారాలు ఉన్నవారికి మాత్రమే రూములను ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారికి ఎవరికీ రూముల ఇవ్వరాదని,లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మైదుకూరు అర్బన్ సి.ఐ రమణారెడ్డి తెలియజేశారు.లాడ్జిల్లో బస చేసిన వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే ఆ సమాచారాన్నీ పోలీసుల వారికి అందించాలని, డార్మిటరీస్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా లాడ్జీల నిర్వాహకులకు మైదుకూరు అర్బన్ సి.ఐ రమణారెడ్డి హెచ్చరించారు.ఐ.పి.ఎల్ జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టర్లకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి లాడ్జి నిర్వాహకులు గదులు అద్దెకు ఇవ్వకూడదని, ఇస్తే లాడ్జి నిర్వాహకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మైదుకూరు అర్బన్ సి.ఐ రమణారెడ్డి తెలిపారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు: నివాళు లర్పించిన వనపర్తి జిల్లా NSUI నాయకులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత భాగ్యవిధాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి వనపర్తి జిల్లా NSUI నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా NSUI నాయకులు శ్రీకాంత్ గారూ మాట్లాడుతూ.. "ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ఆయన. విద్యార్థి లోకం బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ, రాజ్యాంగ విలువులను కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎత్తం రవి గారు, వనపర్తి జిల్లా NSUI నాయకులు బి.శ్రీకాంత్ , అనిల్ , శివ , ఎత్తం చరణ్ , సుకుమార్ , నరేష్ , లక్ష్య శివ ,శివ శంకర్ రాజేష్ , నరేష్ , సంజు , శ్రీకాంత్ చారి ,అమర్ .. తదితరులు పాల్గొన్నారు .

## మతసామరస్యాన్ని లౌకికవాదాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడటమే అంబేద్కర్ గారికి నిజమైన నివాళి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను బ్రహ్మంగారిమఠవేడుక లా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహ్మంగారి మఠంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి ఆర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి,శివకుమార్ మాట్లాడుతూ.... అంబేద్కర్ గారి నాయకత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం నేడు దేశంలో ప్రమాదంలో పడిందని దీనిని పరిరక్షించు కోవటానికి సామాజిక వేత్తలు, ప్రజాతంత్ర వాదులు ఐక్యంగముందుకు రావాలని కోరారు. రాజ్యాంగంలోని ప్రధాన మౌలిక సూత్రమైన లౌకికవాదం ప్రమాదంలో పడిందని, మత సామరస్యం దెబ్బతింటుందని దళితులు, క్రైస్తవులు ముస్లిం, మైనార్టీల మీద నిరంతరం దాడిజరుగుతుందని అనచివేత ధోరణి కనిపిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో ప్రజల్లో చీలిక తెస్తున్నారని హిందూ, క్రిస్టియన్స్. ముస్లిం అంటూ, మతాల కుంపట్లు పెడుతున్నారని వారు దుయ్యబట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే మతవైశమ్యాలను రెచ్చగోడుతున్నాయని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మంత్రులు ప్రజాప్రతినిధులు నేడు ప్రజాస్వామ్యం మీద జరుగుతున్న దాడిని అడ్డుకోవాలని అప్పుడే అంబేద్కర్ గారికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని వారన్నారు. దేశంలో కులాల మీద మతాల మీద జరుగుతున్న దాడిని తిప్పి కొట్టాలని, కుల నిర్మూలనకోసం పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల, కమిటీ సభ్యులు అజయ్ కుమార్ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పుట్టా ఆకస్మిక తనిఖీ --

**కడప బ్యూరో మైదుకూరు ఉదయం ప్రతినిధి**



మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు నంద్యాలంపేట జెడ్పీ హై స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే గారు, నేరుగా వంటశాలను, భోజనం వడ్డించే విధానాన్ని పరిశీలిస్తూ, విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యత మరియు పరిమాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సన్నిహితంగా ముచ్చటించిన ఎమ్మెల్యే గారు, వారికి అందుతున్న భోజనం రుచిగా ఉందా, సరిపడా ఇస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి ప్రతిస్పందించిన విద్యార్థులు, భోజనం మంచి నాణ్యతతో పాటు అందరికీ సరిపడా అందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి, ఎమ్మెల్యే గారు ప్రతి తరగతి గదిని సందర్శిస్తూ, ఒక్కొక్క విద్యార్థితో మాట్లాడి వారి చదువు పరిస్థితులు, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గారు, వారికి అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాఠశాలకు కాంపౌండ్ వాల్ అత్యవసరం ఉందని ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు. పాఠశాల భద్రత, విద్యార్థుల రక్షణ దృష్ట్యా ఇది అవసరమని వివరించారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు, సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, కంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు.అంతేకాకుండా, విద్యార్థులకు ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "మీరు బాగా చదివి మంచి మార్కులు సాధించి మీ కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి" అని ప్రోత్సహించారు.ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా పాఠశాలలో అమలవుతున్న పథకాలపై ప్రత్యక్ష అవగాహన పొందిన ఎమ్మెల్యే గారు, విద్యార్థుల సంక్షేమం మరియు విద్యా అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు.

## తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ కు నివాళులు




**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన డిప్యూటీ తాసిల్దార్ జాన్సన్ ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 14 :**

పిడుగురాళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని చిరు వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రామ ఇశ్రాయేలు, సంద్రపాటి నాగేశ్వరావు, సహకారంతో జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ప్రచార సేవాసమితి అధ్యక్షులు దేగల ఆబ్రహం అధ్యక్షత వహించగా, పట్టణ సీఐ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, అంబేద్కర్ అమూల్యమైన భారత రాజ్యాంగాన్ని మనకు అందించారని అన్నారు. రాజ్యాంగాన్ని రచించేటప్పుడు దేశ జనాభా 35 కోట్లని నేడు భారతదేశ జనాభా 147 కోట్లని ఇప్పటికీ రాజ్యాంగం చెక్కుచెదరలేదని అన్నారు. ఇందులోనే అంబేద్కర్ మేధాశక్తిని మనశీ అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఓటు హక్కు కూడా ప్రతి ఒక్కరికి కల్పించారనీ అన్నారు. మహిళల కోసం హిందూ కోడ్ బిల్లు వీగిపోయేసరికి తన భారత తొలి న్యాయశాఖ మంత్రిగా ఆ పదవికి రాజీనామా చేసి పార్లమెంట్ నుండి బయటకు వచ్చారని అన్నారు. చౌదర్ చెరువు ఉద్యమం కాలారం దేవాలయ ప్రవేశం కోసం ఉద్యమం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో గొప్ప పోరాటాలు చేశారనీ, విలేజి నుండి విశ్వం వరకు ఎదిగారని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి అమర్నాథ్, వర్ల ఆగస్టిన్, సంపత్ వెంకట్ యాదవ్, కోమ్ము అబ్రహం, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మందా రవి, వాయిరి వెంకటరావు,
మంద మోహన్, ఉసిరికాయల అంకారావు, మంద యెహోషువ బుర్రి వెంగలరెడ్డి, మీసాల లాజరు, సంద్రపాటీ ఓబులు, ఇనుముక్కల పిచ్చయ్య మైల నాగరాజు బందులూరి బాబు కందుకూరి దావీదు, వేసుపోగు యోబు, బోడేపూడి జీవా, ఎస్.కె నాగులు మీరా, దేగల యోహాను,
బంక శరత్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేద్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది.

న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు.



1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్తాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హాపూర్ మహారాజ్ సాహు మహారాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఌాబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. ఆయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు.

తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

## జడ్పీ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి గారిని స్వగృహంలో ఆహ్వానం పలికిన ఆలయ చైర్మన్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



బి. మఠం మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి,ఆంజనేయస్వామి చతుర్ధ వార్షికోత్సవ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి స్వగృహమునకు వెళ్లి వాళ్ళ బంధువులకు కరపత్రికను అందజేసి ఆహ్వానించి వచ్చాము . ఆ సమయాన ఇంట్లో ఆయన లేనందున వలన ఆలయ చైర్మన్ తిమ్మారెడ్డి చెన్నారెడ్డి గారు ఫోన్లో సంప్రదించి ఆహ్వానం పలికి ఆయన గారు సానుకూలంగా స్పందించారు



శ్రీశైలం :-శ్రీ బండారు సురేష్, గుంటూరు వారు ఈ రోజు ( 13.04.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,01,151 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసమే టీడీపీ పార్టీ నిర్మాణం జరిగింది..ఎంపీ బస్తిపాటి నాగరాజు



డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసమే తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరిగిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నగరంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి ఆయన పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు..అనంతరం అక్కడే నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు..ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించడం కోసం టీడీపీ పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో కృషి చేస్తోందన్నారు...నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఓ సామాన్య బీ.సీ సామాజిక వర్గానికి చెందిన తాను ఎంపీ గా ఉన్నానన్నారు..ఇక అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు..

# మరోమారు ఎదురు కాల్పులు

## మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

## అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్



రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.

ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఇంటర్ ఫలితాల్లో సివి రామన్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

ఉదయం న్యూస్ వనపర్తి




ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సివి రామన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు సివి రామన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు 2026 లొ విజయ పరంపరను కొనసాగించారు అసాధారణ ఫలితాలను సాధించడంలో సివి రామన్ జూనియర్ కాలేజీకి కె సాధ్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి సివి రామన్ కరస్పాండెంట్ డాక్టర్ కే వీరయ్య అభినందనలు తెలిపారు 900 కు పైగా 130 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు ఎంపీసీ గ్రూపులో 993 మార్కులు మేఘన 992 అక్షయ 992 హన్సిక 992 సానియా 992 స్వాతి 991 శ్రావణి 989 సి ఆర్ సి రెడ్డి 988 తనుశ్రీ 988 కార్తిక అదే విధంగా బైపిసి గ్రూపులో 991 లక్ష్మీనారాయణ 986 సూర్య వర్షిని 979 మధుమోహన్ రెడ్డి 979 కావ్య ఎంఈసి గ్రూపులో 983 నందిని 967 జ్ఞానేశ్వరి సిసి గ్రూపులో 884 ఆర్ వైష్ణవి 828 రామాంజనేయులు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కే వీరయ్య డైరెక్టర్ వెంకటేశ్వర్లు కుమారస్వామి ప్రిన్సిపాల్ జి వి ఎస్ ప్రకాష్ సీనియర్ అద్యాపకులు శ్రీధర్ చంద్రశేఖర్ హనుమంతరావు మనీ వర్ధన్ మహేందర్ రమేష్ శేఖర్ గౌడ్ మహేష్ రవి సి.వి.రామన్ కాలేజ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు



హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది.అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.




డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న రాష్ట్రస్థాయి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రెటరీ ఏ.మదులేటి రెడ్డి.



డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.

## తీగలకుంటపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంనికి పూల మాలవేసి నివాళులర్పించిన సర్పంచ్ మ్యకల స్వర్ణలత

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం, తీగలకుంటపల్లి గ్రామంలో కులమత రహిత ఆధునిక భారతదేశం కోసం జీవితకాలం పోరాటం చేసిన రాజ్యాంగ నిర్మాత మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా..తీగలకుంటపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యాటల మహేందర్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల మహేష్, కార్యదర్శి గౌతమ్, వార్డ్ సభ్యులు జాలిగాం మనీషా, సంపత్ దయ్యాల, స్వప్న, మహేందర్ పెరుగు, సంజీవ రెడ్డి, రేవోజు శంకర్, యటల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళ సంఘం సిఎ శనగరం పద్మ, అంగన్వాడి టీచర్ దనాబోయన సమ్మవ్వ, కరోబార్ మెట్టు వెంకట్ రెడ్డి, ఆశ వర్కర్స్ పుష్ప, రేవోజు లావణ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సివి రామన్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

**ఉదయం న్యూస్ వనపర్తి**




ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సివి రామన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు సివి రామన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు 2026 లొ విజయ పరంపరను కొనసాగించారు అసాధారణ ఫలితాలను సాధించడంలో సివి రామన్ జూనియర్ కాలేజీకి కె సాధ్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి సివి రామన్ కరస్పాండెంట్ డాక్టర్ కే వీరయ్య అభినందనలు తెలిపారు 900 కు పైగా 130 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు

ఎంపీసీ గ్రూపులో 993 మార్కులు మేఘన 992 అక్షయ 992 హన్సిక 992 సానియా 992 స్వాతి 991 శ్రావణి 989 సి ఆర్ సి రెడ్డి 988 తనుశ్రీ 988 కార్తిక అదే విధంగా బైపిసి గ్రూపులో 991 లక్ష్మీనారాయణ 986 సూర్య వర్షిని 979 మధుమోహన్ రెడ్డి 979 కావ్య ఎంఈసి గ్రూపులో 983 నందిని 967 జ్ఞానేశ్వరి సిసి గ్రూపులో 884 ఆర్ వైష్ణవి 828 రామాంజనేయులు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కే వీరయ్య డైరెక్టర్ వెంకటేశ్వర్లు కుమారస్వామి ప్రిన్సిపాల్ జి వి ఎస్ ప్రకాష్ సీనియర్ అద్యాపకులు శ్రీధర్ చంద్రశేఖర్ హనుమంతరావు మనీ వర్ధన్ మహేందర్ రమేష్ శేఖర్ గౌడ్ మహేష్ రవి సి.వి.రామన్ కాలేజ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామం లో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్ర ప్రజలందరికి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు. ఎన్నో ఏళ్లుగా ఉన్న లోటు నేటితో తీరిపోయింది తడకపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉంది.ఇచ్చిన మాట ప్రకారం సాయి ఆయన కుమారుడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసినందుకు వారిని అభినందిస్తున్నా.

గ్రామం మొదటిలోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉంది. ఎవరు గ్రామానికి వచ్చిన మొదట ఆహ్వానం పలికేది అంబేద్కర్ అంబేద్కర్ స్ఫూర్తిని రగిలించే విధంగా గ్రామంలో ఆయన జయంతి రోజున విగ్రహం ఏర్పాటు చేయడం చాలా చాలా సంతోషం.

కొంతమంది అనుకున్నట్లు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదు,ఆయన అందరివాడు కొంతమంది కావాలనే ఆయన్ను ఒక వర్గానికి ఆపాదించే కుట్రచేస్తున్నారు.భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి. అమెరికాలాంటి దేశంలోనే మహిళలకు ఓటు హక్కు రావాలంటే దశాబ్దాల కాలం పట్టింది కానీ మన దేశానికి స్వతంత్ర్యం వచ్చిన వెంటనే..రాజ్యాంగం ద్వారా ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్.నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకోవాలి..పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకోడదని అంబేద్కర్ చూసి నేర్చుకోవాలి అంబేద్కర్ మంచి జీవితం అనుభవించాలంటే..విదేశాల్లో ఎక్కడైనా స్థిరపడేవారు కానీ దేశంలోని అణగారిన వర్గాల కోసం పోరాడి విజయం సాధించిన మహోన్నతవ్యక్తి అంబేద్కర్.అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను రాష్ట్రంలో ముందుకు తీసుకుపోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం అలివికానీ హామీలు ఇచ్చి,గదెనెక్కి, ఏమిచేయలేక చేతులు ముదుచుకుని కూర్చుంది.చదువుకున్న పిల్లలకు 10వ తరగతి పాస్ అయితే రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.25 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.1లక్ష, పీజీ పాస్ అయితే రూ.2 లక్షలు ఇస్తామని చెప్పి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను నమ్మించి మోసం చేశారు.ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్లు రాకా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయికూడా ఇవ్వంలేదు.

ఆనాడు కేసీఆర్ ఒక్కో విద్యార్థికి రూ.20లక్షలు ఇచ్చి విదేశాల్లో చదివించారు.

దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఒకేఒక్క నాయకుడు మన కేసీఆర్.

ఈ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున్న కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేస్తే..ఇది కేసీఆర్ పెట్టించుండు అని రేవంత్ రెడ్డి దానికి తాళం వేపించి పెట్టిండు.కనీసం అంబేద్కర్ కు దండ కూడా వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాంయువత ఆన్‌లైన్ గేమ్ ఆడి జీవితాలు నశనం చేసుకోవద్దు. బెట్టింగులు ఆడి డబ్బులు వృదా చేసుకోవద్దు.డ్రగ్స్, మత్తుపదర్థాలకు వ్యసనాలుకు భానిసలు కాకుండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగండి.

## భావితరాలకు స్ఫూర్తిదాయకం డా"బి ఆర్, అంబేద్కర్ జీవితం వనపర్తి డిసిఆర్బి డీఎస్పీఏ, బాలాజీ నాయక్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**




ఓటు హక్కు గొప్పతనాన్ని ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తి.యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి. అరైవ్ అలైవ్' వారోత్సవాలతో రోడ్డు భద్రతపై పోలీసు అధికారులతో ప్రతిజ్ఞ. జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 135వ జయంతి వేడుకలు.భావితరాలకు డా" అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వనపర్తి జిల్లా డిసిఆర్బి డీఎస్పీ ఏ, బాలాజీ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా డిసిఆర్బి డీఎస్పీ శ్రీ ఏ, బాలాజీ డా, బి ఆర్,అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ గారు అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుంబిగించి దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. అదేవిదంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో, ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలనిఈ క్రమంలో రెండవ రోజు అయిన ఏప్రిల్ 14న, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కల్పించేలా విస్తృత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాపోలీసు కార్యాలయం ఎస్పైలు, రామరాజు, నరేష్, మంజునాథ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శివకుమార్, అంజద్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, రాము,సురేష్,సుబ్బరాజు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, మగ్దుం భారీ, పోలీసు సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటాన్ని పూలువేసి నివాళు లర్పించారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు రూపిరెడ్డి మృతి

**సిద్దిపేటకు చెందిన రూపిరెడ్డి కి రూ.5 లక్షల రివార్డు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా అడవుల్లో సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు రూపిరెడ్డి మృతి చెందింది. మచ్‌పల్లి అడవుల్లో మావోయిస్టులున్నారనే సమాచారంలో కేంద్ర బలగాలు కూబింగ్ నిర్వహిస్తుండగా ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన మావోయిస్టు రూపిరెడ్డిని అలియాస్ రంగబోయిన భాగ్యగా గుర్తించామని, మచ్‌పల్లి ఏరియా కమిటీ మెంబర్‌గా పని చేస్తోందన్నారు. తెలంగాణలోని సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం, ధర్మారం గ్రామానికి చెందిన రూపిరెడ్డి 2 దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీలో పని చేస్తోందని, ఆమెపై ప్రభుత్వం గతంలో రూ.5 లక్షల రివార్డు ప్రకటించిందని కాంకేర్ పోలీసులు వెల్లడించారు. రూపిరెడ్డి భర్త దండకారణ్య స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడైన విజయ్‌రెడ్డి గతేడాది మాన్‌పూర్ జిల్లా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. భర్త మరణం తర్వాత రూపిరెడ్డి భద్రతా దళాలపై ప్రతీకారం తీర్చుకోవాలనే లక్ష్యంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తోందనే ప్రచారం జరిగింది. చివరకు 8నెలల వ్యవధిలో భర్త మరణించిన ప్రాంతానికి సమీపంలోనే ఆమె కూడా ప్రాణాలు కోల్పోయింది. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు వెంటనే లొంగిపోవాలని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ సూచించారు. గతంలో డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించిన అజ్ఞాతంలో ఉన్న ఐదుగురు తెలంగాణ మావోయిస్టుల జాబితాలో, రూపిరెడ్డి ఒకరు కావడం గమనార్హం.తలవంచని భాగ్య:అజ్ఞాతంలో ఉన్న ముఖ్యనేతల జాబితాలో ఒకరిగా ఉన్న భాగ్య,చివరి వరకు అడవిని వీడలేదు. ఆమె ప్రస్థానం బాల్యం నుంచే అలుపెరగని పోరాటంతో ముడిపడి ఉంది. ధర్మారం గ్రామానికి చెందిన ఎల్లవ్వ, నరసయ్య దంపతుల పెద్ద కుమార్తె అయిన భాగ్య, చిన్నతనంలోనే పోలియో బారిన పడి అశక్తురాలైనా, సామాజిక అసమానతలు ఆమెను మౌనంగా ఉండనివ్వలేదు. అన్యాయాలపై గొంతెత్తాలనే సంకల్పంతో 2002లో మావోయిస్టు ఉద్యమంలో చేరింది. చత్తీస్ గడ్ లోని నార్త్ బస్తర్ డివిజన్‌లో రూపి పేరుతో పార్థాపూర్ ఏరియా కమాండర్ స్థాయికి ఎదిగింది. అడవుల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన పాఠశాలను నిర్వహిస్తూ విద్యార్థులకు విప్లవ పాఠాలు బోధించింది. తండ్రి మరణించినప్పుడు కడసారి చూపుకు రాలేదు. ఆమెను లొంగిపోవాలని పోలీసులు అనేక సార్లు హెచ్చరించారు. తల్లి ఎల్లవ్వ సైతం 'బిడ్డా' కనీసం నా చితికి నిప్పు పెట్టడానికైనా తిరిగి రా' అంటూ కన్నీరుమున్నీరైనా స్పందన కనిపించలేదు. గత నెలలో జరిగిన 2వేర్వేరు దాడుల నుంచి తప్పించుకుంది. కాం కేర్ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు కుటుంబసభ్యులకు పోలీసులు సమాచారమం ఆదించారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు: ఘనంగా నివాళులర్పించిన పోలీస్ కమిషనర్




**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం బద్వేలు టౌన్ నెల్లూరు రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, సంఘ సంస్కర్త, అపర మేధావి అయిన భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు దేశానికి దిక్సూచిని అందించిన మహానుభావుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య వంటి విలువలను సమాజానికి పరిచయం చేసి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారుఅంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,అరవ శ్రీనివాసుల రెడ్డి,పాలకొండ రాజశేఖర్ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష,ఓబుల రెడ్డి రమణ రెడ్డి,బిజీవేముల రమణారెడ్డి, బీజేముల చంద్ర శేఖర్ రెడ్డి,పఠాన్ మౌలాలి,గోపి రెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి,బోవిళ్ళ నరసింహారెడ్డి,సిమెంట్ సుబ్బారెడ్డి,పసుపులేటి ప్రసాద్,గురు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి ,సాంబశివ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసులు,గంగిపోగు నరసింహులు,ఎద్దుల ప్రసాద్ మాజీ జడ్పీటీసీ,అంబేద్కర్ విగ్రహా కమిటీ సభ్యులు చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



అంబేద్కర్ జయంతి సందర్భంగా పోరుమామిళ్లలో మూడు రోడ్ల కూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్... నారి సెట్టి సుప్రజ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబెద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి , జనరల్ సెక్రటరీ ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ అంబెద్కర్ సేవలు ప్రపంచానికే ఆదర్శం అని కొనియాడారు .మండల బిజెపి నాయకులు దుల్ల శ్రీనివాస్ రెడ్డి , పోకల బ్రహ్మయ్య , మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రమణయ్య ,నాగేంద్ర ,యువ నాయకుడు రాళ్ళపల్లి సాయి , ఓబీసీ జిల్లా కార్యదర్శి టెంకాయల గురయ్యా ,కిసాన్ మోర్చా వంకదారి జయరాం ,పోటులురయ్య ,భరత్ ,చెన్నయ్య ,నాగరాజు ,సిద్దయ్య ,రామస్వామి ,జిల్లా కార్యదర్శి , ౹ాదీజ నాయకుడు రమణాచారి , జనసేన నాయకులు రమణయ్య పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాల సాధనే ప్రతి ఒక్కరి లక్ష్యం.వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

భారతరత్న, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి వైస్ చైర్మన్ మధు గౌడ్ మరియు కౌన్సిలర్లు పాల్గొని మాట్లాడారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కౌన్సిలర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు దిశా, దశ నిర్దేశమవుతుందని పేర్కొన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ముందు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే పాటుపడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు దీవించాలని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు కోరారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.